రైతన్నా.. జర భద్రం..

- ఇబ్బ డి ముబ్బ డిగా పురుగు మందు వాడితే పంటకు నష్టం
- ఏ తెగులు సోకిందో నిర్ధారించుకున్న తర్వాతే వాడాలి
- పిచికారీ చేసే సమయంలో జాగ్రత్తలు అవసరం
- వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరి

ఇబ్రహీంపట్నం రూరల్, ఫిబ్రవరి 6 : యాసంగి సీజన్‌లో పంటల సస్యర క్షణకు అన్నదాతలు చర్యలు తీసుకోవాలి. వరి, మొక్కజొన్న, కంది, పప్పుదినుసులు, వేరుశనగ తదితర పంటలు ఏపుగా పెరిగే సమయంలో ఎరువులతోపాటు పురుగుల మందులనూ వాడాల్సి ఉంటుంది. పంట సాగు చేసినప్పటి నుంచి పెరిగి.. ఆ తర్వాత కోత దశలోనూ పురుగులు, తెగుళ్లు ఆశిస్తాయి. ఆ సమయంలో వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకుని మందులు వాడితే మంచి ఫలితాలు, దిగుబడులొ స్తాయి. కానీ, రైతులు ఎరువుల షాపుల నిర్వాహకులు, పక్క రైతుల స లహాలు తీసుకుని ఎరువులు, పురుగుల మందులు వాడుతున్నారు. దీంతో ఎన్నో అనర్థాలు చో టుచేసుకుంటున్నాయి. తెగుళ్లు ఒకటైతే మరొక్క పురుగు మందును వాడటంతో దిగుబడుల్లో తేడాలు వస్తుం టాయి. ప్రతి సీజన్‌లోనూ రైతులు ఇటువంటి పొరపాట్లు చేస్తూ పంట నష్టపోవడం చూస్తూనే ఉంటాం.

ఎలాంటి స్ప్రేయర్లు వాడాలి..

రైతులు తమ పంట పొలాల్లో క్రిమిసంహారక మందు పిచికారీ చేసేందుకు వివిధ రకాల స్ప్రేయర్లు వాడుతారు. అందులో పవర్, కంప్రెషర్‌స్ప్రే యర్లు ఉంటాయి. పవర్ స్ప్రేయర్ల వాడకంలో మందు వినియోగం ఎక్కువ నీటి వినియోగం తక్కువగా ఉంటుంది. వీటి ద్వారా స్ప్రే చేస్తే పంటలోని ప్రతి భాగంపైనా మందుపడి పురుగులు, తెగుళ్లు తొందరగా చనిపోయే అవకాశం ఉంటుంది. కంప్రెషర్ స్ప్రేయర్లతో పిచికారీ చేసిన ప్పుడు చిన్న, చిన్న తుంపర్లుగా మాత్రమే పంటపై పడుతుం ది. రైతులు ఎక్కువగా పవర్ స్ప్రేయర్లకే ప్రాధాన్యమిస్తే మంచిది. అకేలా స్ప్రేయర్లు, చేతి పంపులు, కంప్రెషర్ పంపులతో ప్రయోజనం తక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

మందులు ఎక్కువగా అవసరమయ్యే పంటలు..

వాణిజ్య పంటలతోపాటు కూరగాయల పంటలకు ఎక్కువగా పురుగు మందులను వాడుతారు. వరి, పత్తి, మిరప, వేరుశనగ, కంది, పొగాకు, బెండ, కాలీఫ్లవర్, క్యాబేజీ తదితర పంటలకు క్రిమిసంహారక మందులు అవసరం ఎక్కువగా ఉంటుంది. కూరగాయలు, ఆకుకూర పంటలపై మోతాదుకు మించి ఫెస్టిసైడ్స్ వాడితే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం ఉంటుంది. కాబట్టి సరైన జాగ్రత్తలు పాటించాలి. పురుగు మందుల ప్రభా వానికి గురైన వారిలో ప్రత్యుత్పత్తి, పెరుగుదలలో మార్పులు సంభవిం చడం, హైపర్ యాక్టివిటీ, శరీర భాగాల మధ్య సమన్వయ లోపం, ఊపిరి తీసుకోవడం కష్టంగా మారటం, వికారం, వాంతులు, విరేచనాలు స్పృహ కోల్పోవడం లాంటివి జరుగుతాయని అధికారులు చెబుతున్నారు.

మోతాదుకు మించి వాడితే పంటలకు నష్టం

క్రిమిసంహారక మందులను మోతా దుకు మించి వాడితే పంటకు నష్టం. అవసరమైనంత మేరకే వాడాలి. పురుగు మందులను ఎంత తక్కువగా వాడితే అంత మంచిది. వీటివల్ల భూమిలోని సారం తగ్గిపోయి భవిష్య త్తులో పంటలు పండే అవకాశం తగ్గు తుంది. మందు పిచికారీ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పంటకు ఏ తెగులు సోకిందో నిర్ధారించుకున్న తర్వాతే వాడాలి. పురుగు మందును కలిపేటప్పుడూ కొలతను పాటించాలి.

- సత్యనారాయణ, ఏడీఏ వ్యవసాయశాఖ ఇబ్రహీంపట్నం

తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

పిచికారీలో జాగ్రత్తలు..

- పురుగు మందు ద్రావణాన్ని కర్ర/గ్లౌజులు వేసుకుని మాత్రమే కలపాలి.
- పురుగు మందు డబ్బాపై ఉన్న టేబుల్‌లో వివరాలను చదవాలి. అందులో సూచించిన విధంగా నే పురుగు మందును, నీటిని కలిపి పంటలపై పిచికారీ చేయాలి.
- మందును పిచికారీ చేసేటప్పుడు మూతికి మాస్కు, చేతులకు గ్లౌజులు ధరించాలి.
- పిచికారీ చేసేటప్పుడు గంజిపెట్టిన దుస్తులను ధరించాలి. మందు అవశేషాలు దుస్తులపై పడినా ఆరోగ్యంపై ప్రభావం చూపదు.
- పురుగు మందులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లోనే చల్లాలి. తీవ్రమైన ఎండ, వర్షంలో పిచికారీ చేయరాదు.
- నిపుణులు సిఫార్సు చేసిన మోతాదులో మందు పరిమాణాన్ని సరిగ్గా కొలిచి నీటితో కలపాలి.
- గడ్డి మందుతో పురుగు మందు కలిపి స్ప్రే చేయరాదు.
- మందు స్ప్రే చేసే సమయంలో ఆహార పదార్థాలు, పానీయా లను సేవించొద్దు. మందు పిచికారీ పూర్తయ్యాక స్నానం చేసిన తర్వాతే తినాలి.
- ఏదైనా సమయంలో పురుగుల మందుతో హాని జరిగినట్లు అని పిస్తే వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి.
- మందు పిచికారీ చేశాక డబ్బాలను భూమిలో పాతిపెట్టాలి.

మందులు కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు దుకాణదారుడి లేదా పక్క రైతుల సూచనలు పాటించడం మానేయాలి.
- పంటకు ఆశించింది పురుగా లేదా తెగుళా అనే విషయాన్ని నిర్ధారణ చేసుకునే పురుగు మందును ఎంపిక చేసుకోవాలి.
- పురుగు మందులను అనేక వ్యాపార సంస్థలు వేర్వేరు పేర్లతో తయా రుచేసి విక్రయిస్తాయి. సాధారణ పేర్లతోపాటు వ్యాపార నామాలు కూడా రైతులు తెలువాల్సిన అవసరమున్నది.
- పురుగు మందుల డబ్బాపై త్రిభుజాకారంలో ఒక రంగు ఉంటుంది. ఎరుపు రంగు ఉంటే అత్యధిక విషపూరితమైనది, పసుపు రంగు ఉంటే అధిక విషపూరితం. నీలం రంగులో ఉంటే మధ్యస్థ విషపూరితం, ఆకు పచ్చ రంగు ఉంటే స్వల్ప విషపూరితమని తెలుసుకోవాలి.
- రైతులు వ్యవసాయ శాఖ నుంచి లైసెన్స్ పొందిన కంపెనీలు, షాపుల నుంచే కొనాలి.
- కొనుగోలు చేసిన ప్రతి పురుగు మందుకు సంబంధించిన బిల్లును భద్రపర్చుకోవాలి.
- పురుగు మందు డబ్బాలపై గడువు తేదీని చూడాలి. గడువు తీరిన వాటిని వాడొద్దు
- ఆహార పదార్థాలను పురుగు మందులను ఒకేసారి కొనుగోలు చేయొద్దు.. రెండింటినీ ఒకచోట నిల్వ ఉంచొద్దు.

కోఠి మెటర్నటీలో..

మూడు రోజుల పసికందు మృతి

వైద్యుల నిర్లక్ష్యమంటూ బంధువుల ఆందోళన

పసికందు మృతిలో వైద్యుల నిర్లక్ష్యమేమి లేదు

దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి

వార్డులో ఫర్నిచర్ ధ్వంసం, వైద్యులను దూషించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 6: సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో మూడు రోజుల ఓ పసికందు మృతి చెందాడు. ఈ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బంధువులు ఆందోళన చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి.. గోల్నాకకు చెందిన సాయికిరణ్, కవిత దంపతులు. ఈ నెల 3న కవిత తీవ్ర నొప్పులతో రాత్రి 8.30 గంటల సమయంలో దవాఖానలో చేరింది. నెలలు నిండటంతో అదే రోజు రాత్రి 10.40 గంటలకు కవిత మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆ పసి కందు 2.6 కిలోల బరువుతో జన్మించాడు. 5వ తేదీ మధ్యాహ్నం ఆ పసికందు శరీరంలో ఉష్ణో గ్రత తగ్గి.. నీరసించడంతో పీడియాట్రిక్ వైద్యులు ఎస్ఎన్‌సీయూలో పరీక్షించి బాబు ఆరోగ్యం గానే ఉన్నాడని తెలిపారు. పుట్టిన 24 గంటలలోపు శిశువులకు ఇచ్చే వ్యాక్సిన్ ఇచ్చారు. సోమ వారం తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో పసికందు నీలం రంగులోకి మారి.. తీవ్ర అస్వస్థతకు చేరుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు వైద్యుల వద్దకు వెళ్లగా.., బాబు మరణిం చినట్లు తెలిపారు. సాధారణంగా బాబును పడుకోబెట్టి పాలు తాగించడం ద్వారా ఇలాంటిది సంభ విస్తుందని వైద్యులు చెబుతున్నారు. అయితే బంధువులు మాత్రం.. పసికందు మృతి చెందడా నికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. వైద్యులు తక్షణమే రావా లంటూ వార్డులో ఉన్న మందుల ట్రేలను, ఫర్నిచర్‌ను కిందపడేశారు. వారిని సముదాయించేం దుకు వెళ్లిన ఆర్ఎంవోపై దూషణలు చేస్తూ.. దాడికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న దవా ఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి పసికందు మృతికి కారణాలు తెలుసుకొని బంధు వులతో చర్చించి, వారిని సముదాయించి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం బంధువులు పసికందు మృతదేహాన్ని తీసుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. దవాఖానలో ఎటువంటి సమ స్యలు ఉత్పన్నం కాకుండా సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ కొత్తపల్లి ముత్తు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

నేలపై పడుకోబెట్టడంతోనే..

కోఠి మెటర్నటీలో శనివారం రాత్రి 10.40 నిమిషాల సమయంలో పుట్టిన మగ బిడ్డ పూర్తి ఆరోగ్యంతో జన్మించాడు. మూడు రోజుల పాటు ఆరోగ్యంగానే ఉన్న ఆ పసికందు.. మూడు రోజుల తర్వాత మృతి చెందడంతో బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టిన పిల్లలకు తల్లి పాలే శ్రేయస్కరమని, తల్లిపాలు సరిపోని పక్షంలో ఇతర పాలను తాగిస్తారని వైద్యులు తెలిపారు. ఈ కేసులో పసికందును పడకపై కాకుండా బంధువులు నేలపై పడుకోబెట్టారని, బాబును పడు కోబెట్టే పాలు తాగించారని, ఆ పాలు ఊపిరితిత్తుల్లోకి దిగి పసికందు మృతి చెంది ఉంటాడని వైద్యులు చెబుతున్నారు. పసికందు మృతిని వైద్య పరిభాషలో సడెన్ ఇన్‌ఫాంట్ డెత్ సిండ్రోమ్.. అని అంటారని వైద్యులు తెలిపారు. పసికందు శరీరంలో ఉష్ణం, షుగర్ లెవెల్ తగ్గడం వంటి లక్ష ణాలతో మృతి చెంది ఉండవచ్చని వైద్యులు భావిస్తున్నారు.

వైద్యుల నిర్లక్ష్యమేమి లేదు: డాక్టర్ కె.రాజ్యలక్ష్మి

పసికందు మృతిపై దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మిని వివరణ కోరగా.. వైద్యుల నిర్లక్ష్యమేమి లేదన్నారు. ఈ నెల 3న జన్మించిన బాబు.. మూడు రోజుల పాటు ఆరో గ్యంగానే ఉన్నాడని తెలిపారు. తల్లి పక్కన ఉండాల్సిన బాబును సోమవారం రాత్రి పసికందు అమ్మమ్మ తనతో పాటు కింద పడుకోబెట్టుకుందని తెలిపారు. దీంతో ఆ పసికందు టెంపరేచర్ ఒక్కసారిగా పడిపోయిందని, వైద్యులు అందుబాటులో ఉన్నా సమాచారం ఇవ్వలేదన్నారు. తెల్ల వారు జామున బాబు మృతి చెందితే.. కుటుంబ సభ్యులు వారి తప్పును వైద్యులపైకి నెట్టడం ఎంత వరకు సమంజసమని అన్నారు. కుటుంబ సభ్యులు దవాఖానలోని మూడవ అంతస్తులో ఉన్న పోస్ట్ ఆపరేటివ్ వార్డులోకి ప్రవేశించి ఫర్నిచర్, రోగులకు ఇచ్చే మందుల ట్రేలను ధ్వంసం చేశారని, తోటి రోగులను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. దవాఖానపై దాడికి పాల్పడిన వారిపై సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

చిట్ ఫండ్ పేరుతో కుచ్చుటోపీ

మాదాపూర్, ఫిబ్రవరి 6: చిట్ ఫండ్ పేరుతో కష్టమర్లను నిట్టనిలువున ముంచింది. కోట్లాది రూపాయలు వసూలు చేసి అమాయక ప్రజ లను మోసం చేసి బోర్డు తిప్పేశారు. ఈ ఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ కథనం ప్రకారం.. ఉప్పల్ నివాసి ఎల్లుల శ్రీనివాస్, ఎల్లుల రాఖేశ్‌వర్మ, మంచిర్యాల జిల్లాకు చెందిన గణేశ్ కలిసి 2023, మే నెలలో మాదా పూర్‌లోని మెట్రో పిల్లర్ నంబర్ 1720 వద్ద సమతామూర్తి చిట్‌ఫండ్ ప్రై.లిమిటెడ్‌ను ప్రారం భించారు. చిట్టీల పేరుతో జనం నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారు. ఇటీవల బాధితులు చిట్‌ఫండ్ వద్దకు వెళ్లి చూడగా, బోర్డు తిప్పేసి నట్లు గుర్తించారు. ఫోన్ చేస్తే స్పందించకపోవ డంతో మోసపోయామని గుర్తించిన బాధి తులు.. మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు రాకేశ్‌వర్మ, గణేశ్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు శ్రీనివాస్ పరారీలో ఉన్నట్లు పోలీ సులు తెలిపారు.

దొంగ అరెస్టు.. 12 లక్షల సొత్తు స్వాధీనం

దొంగతనం వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ శివభాస్కర్

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 6 : పట్టపగలు పక్కాగా రెక్కీ నిర్వహించి ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడు తున్న ఓ యువకుడిని కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ శివభాస్కర్ వివరాలను వెల్లడించారు. ఏపీలోని నర్సరావుపేట జిల్లాకు చెందిన పెద వల్లి సంజయ్‌కుమార్ (23) ఉద్యోగ అన్వేషణ కోసం వచ్చి.. కేపీహెచ్‌బీ కాలనీ సమీపంలోని అడ్డగుట్టలో ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటు న్నాడు. అతడు గతంలో ఏపీలోని తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఐదు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి, తిరిగి జైలు నుంచి విడుదలయ్యాడు. జనవరి 30న కేఈహెచ్‌బీ కాలనీకి చెందిన జి.వి.కృష్ణా రావు ఇంట్లో పట్టపగలే దొంగతనం జరిగింది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులకు మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీలో అనుమా నాస్పదంగా తిరుగుతున్న సంజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో నేరాలు చేసినట్టు అంగీకరించాడు. అతడి వద్ద నుంచి రూ.12 లక్షల విలువైన 20.70 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ వెంకన్న, డీఐ రాజేందర్‌గౌడ్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

వరి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పంట పొలాలను సందర్శించిన వ్యవసాయాధికారులు

బురాన్‌పూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 6 : మండలంలోని మెట్లకుంట, బురాన్‌పూర్ గ్రామాల్లోని వరి పొలాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త కిరణ్‌బాబు, తాండూరు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మణ్ మంగళవారం సందర్శించారు. వరి పంటకు కాండం తొలుచు పురుగు ఎక్కువగా ఉన్నట్లు వారు గుర్తించి దీని నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు. వరి పొలాల్లో నాచు తీసిన తరువాత 25 కిలోల యూరియాకి 100 గ్రాముల స్ప్రింట్‌ను కలిపి ఒక ఎకరాకు వేసుకోవాలని సూచించారు. వరిలో సమగ్ర పోషక, పురుగులు, తెగుళ్ల యాజమాన్యం గురించి అధికారులు రైతు లకు తెలియజేశారు. రైతులు పంటల సాగుపై అడిగిన పలు సందేహాలకు వారు సమాధా నాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తిప్పేస్వామి, ఏఈవో భార్గవి, రైతులు సుదర్శన్‌రెడ్డి, సత్యయ్య, సూర్యప్రకాశ్‌గౌడ్, దేవుజానాయక్, మల్లేశం పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుతో దురుసు ప్రవర్తన

మియాపూర్ ఇన్‌స్పెక్టర్ సస్పెండ్

మియాపూర్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్

మియాపూర్, ఫిబ్రవరి 6 : భార్యాభర్తల మధ్య తలె త్తిన గొడవ పరిష్కారానికి వచ్చిన బాధిత మహిళతో దురు సుగా ప్రవర్తించిన మియాపూర్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్‌కుమార్ సస్పెన్షన్‌కు గురయ్యాడు. వివరాలిలా ఉన్నాయి.. భార్యా భర్తల మధ్య తలెత్తిన గొడవ పరిష్కారానికి బాధిత మహిళ కొద్ది రోజుల కిందట మియాపూర్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసింది. అప్పటికే భార్యాభర్తల మధ్య తలెత్తిన వివా దంపై ఓ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అయినా.. మియాపూర్ ఠాణా పరిధిలో ఉండే సదరు మహిళ.. తన భర్త తనను వేధింపులకు గురి చేస్తున్నాడని, కేసు నమోదు చేయాలని కోరినట్లు తెలిసింది. ఇప్పటికే ఓ ఠాణాలో కేసు ఉండగా.. మరో కేసు నమోదు చేయడం సాధ్యం కాదని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. కేసు నమోదు చేయాలన్న విషయంపై తనతో ఇన్‌స్పెక్టర్ దురుసుగా ప్రవ ర్తించినట్లు బాధిత మహిళ నాలుగు రోజుల కిందట ఆధారాలతో సహా సైబరాబాద్ సీపీకి ఫిర్యాదు చేయగా.. విచారణ అనంతరం ఇన్‌స్పెక్టర్ ప్రేమ్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు.

44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

సీఎంఆర్ రైస్‌ను ఎఫ్‌సీఐకి చేరవేయాలని రైస్‌మిల్లర్లకు ఆదేశం

వికారాబాద్, ఫిబ్రవరి 6 : ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించినట్లు వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రైస్ మిల్లర్లతో సీఎంఆర్ ధాన్యాన్ని ఎఫ్‌సీఐకు వెంటనే డెలివరీ చేసే అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లా డుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని జిల్లాలోని 27 రైస్ మిల్లర్లకు సీఎంఆర్ కోసం అందించామని.. దానిని వెంటనే ఎఫ్‌సీఐకి చేరవేయాలని రైస్‌మిల్లర్లను ఆదే శించారు. రైస్‌మిల్లర్లు తమ మిల్లింగ్ సామర్థ్యం ప్రకారం ప్రతిరోజూ సీఎంఆర్ రైస్ సరఫరా చే యాలని.. రీసైక్లింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. పౌరసరఫరా ల డిప్యూటీ తహసీల్దార్లు ప్రతి రోజూ మిల్లుల్లోని ధాన్యాన్ని తనిఖీ చేసి వెంటనే ఎఫ్‌సీఐకి విడుదల చేసేలా చర్యలు చేపట్టి నివేదికలు అందించాలని ఆదేశించారు. సమా వేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, పౌరసరఫ రాల జిల్లా మేనేజర్ కొండలరావు, పౌరసరఫరాల డిప్యూటీ తహసీ ల్దార్లు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



రైస్ మిల్లర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ఖాకీ వనంలో.. కలుపు మొక్కలు

అవినీతి పోలీసులపై సస్పెన్షన్ వేటు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : అవినీతి అక్రమాలు, మహిళలతో అసభ్య ప్రవ ర్తన, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న పోలీ సులపై పోలీసు బాస్‌లు సస్పెన్షన్ వేటు వేస్తు న్నారు. హైదరాబాద్‌లో పంజాగుట్ట ఠాణాలో 85 మంది ఒకేసారి బదిలీ కావడం, ఆ ఠాణా మాజీ ఇన్‌స్పెక్టర్ దుర్గారావును అరెస్ట్ చేసిన విషయం మరువకముందే సైబరాబాద్‌లో మరో ఇన్‌స్పెక్టర్‌పై వేటు పడింది. మియాపూర్ ఇన్‌స్పె క్టర్ ప్రేమ్‌కుమార్, స్టేషన్‌కు వచ్చిన మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి మంగళ వారం సస్పెండ్ చేశారు. ట్రై కమిషనరేట్లలోని ఠాణాలలో కొందరు అధికారుల అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తుండడంతో ఆయా ఠాణాలు వార్తల్లోకి ఎక్కుతున్నాయి. అవినీతి, అక్రమాలకు అడ్డాలుగా మారిన వాటిని చక్కబె ట్టేందుకు పోలీస్ కమిషనర్లు శ్రమించాల్సిన పరి స్థితి ఏర్పడుతుంది. కొంత మందిపై బదిలీ వేటు వేస్తున్న ఉన్నతాధికారులు, తమకు ఫిర్యాదులు వచ్చే వాటిపై అంతర్గతంగా విచారణ జరు పుతూ సస్పెండ్ చేస్తున్నారు.

ఇటీవల జరిగిన ఘటనలు..

- గోపాలపురం పోలీస్‌స్టేషన్‌లో ఒక సినీ నిర్మాత హత్య కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై గోపాలపురం ఏసీపీ సుధీర్, ఇన్‌స్పెక్టర్ మురళీధర్, ఎస్సై దీక్షిత్‌పై హైదరాబాద్ పోలీస్ కమిష నర్ చర్యలు తీసుకున్నారు.
- పంజాగుట్టలో ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, ఆయనకు సహకరించిన బోధన్ మాజీ ఇన్‌స్పెక్టర్‌ను అరెస్ట్ చేసి, పంజాగుట్ట ఠాణా సిబ్బందిపై సమూల మార్పులు చేశారు.
- కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సివిల్ తగ దాలో దూరి, మహిళను వేధింపులకు గురి చేశారనే ఆరోపణలపై సైబరాబాద్ సీపీ సస్పెండ్ చేశారు.
- భార్య, భర్త పంచాయితీలో తలదూర్చి బాధితుడిని చితకబాదడంతో కేపీహెచ్‌బీ సీఐ వెంకటేశ్‌ను సీపీ సస్పెండ్ చేశారు.
- సివిల్ తగాదాలో తలదూర్చిన పహాడీష రీఫ్ ఇన్‌స్పెక్టర్ సతీశ్‌ను రాచకొండ సీపీ సుధీర్‌బాబు సస్పెండ్ చేశారు.

అతివేగానికి కళ్లెం..!

రవాణా వాహనాలకు

స్పీడ్ గవర్నర్స్ బిగింపుపై ఆర్టీఏ ప్రత్యేక దృష్టి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : వేగం ప్రమాదం.. మరి దానిని నియంత్రించడం ఎలా..? అతివేగంతో వచ్చే దుష్ఫలితాలపై రోడ్డు భద్రతా మాసోత్సవంలో ఆర్టీవో అధికారులు అవగా హన కల్పిస్తున్నారు. అందులో భాగంగానే గ్రేటర్‌లో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నది. రవాణా విభాగంలోని వాహనాలకు తప్పనిసరిగా స్పీడ్ గవర్నర్ (వేగ నియంత్రణ పరికరం)ను ఏర్పాటు చేసుకుంటేనే ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఆర్టీఏ అధికారులు జారీ చేస్తున్నారు. వేగ నియంత్రణ పరికరాలు ఉంటేనే వాహనాలు రోడ్లపై తిరిగేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో గ్రేటర్‌లో రవాణా అధికారులు వేగ నియంత్రణ పరికరాల బిగింపు ప్రక్రియపై దృష్టి పెట్టారు. రవాణా శాఖ లెక్కల ప్రకారం రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్‌లో 80 లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయి. వీటిలో స్కూల్ బస్సులు 24వేలు, పెట్రోల్, డీజిల్, ప్రమాద కర రసాయనాలను తరలించే వాహనాలు సుమారు 27వేల వరకు ఉన్నాయి. ఇవన్నీ నిత్యం నగరంలో తిరుగుతుంటాయి. తాజాగా.. అధికారుల తనిఖీల్లో వేగ నియంత్రణ పరికరం అమర్చకుండా రోడ్డెక్కిన వాహనాల యజమానులపై చర్యలు తీసుకున్నారు. కొన్ని వాహనాలను సీజ్ చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా వేగ నియంత్రణపై అధికారులు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు.

వీటికి తప్పనిసరి..!

-రవాణా విభాగంలో విద్యా సంస్థలకు చెందిన బస్సులు.

-మ్యాక్సీ క్యాబ్‌లు.

- చెత్త తరలించే వాహనాలు.

- భారీ తవ్వకాలు చేపట్టే వాహనాలు

- ప్రమాదకర రసాయనాలు, గ్యాస్, డీజిల్, పెట్రోల్ తరలించే ట్యాంకర్లకు వేగ నియంత్రణ పరిక రాలను తప్పనిసరిగా అమర్చుకోవాల్సి ఉంటుంది.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): బాలికలను, మహిళలను వేధించే పోకిరీలపై రాచకొండ షీ టీమ్స్ ఉక్కుపాదం మోపుతున్నదని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. 15 రోజుల వ్యవధిలో 108 మంది ఆకతాయిలను షీ టీమ్స్ పట్టుకు న్నాయని, వారిలో 67 మంది మేజర్లు, 41 మంది మైనర్లు ఉన్నా రని, వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి నట్లు సీపీ వెల్లడించారు. గత నెల 16 నుంచి 31వ తేదీ వరకు 133 ఫిర్యాదులు అందాయని రాచకొండ మహిళా రక్షణ విభాగా ధిపతి డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఆయా ఫిర్యాదులపై విచా రణ చేపట్టి చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఆన్‌లైన్ గేమింగ్‌కు యువకుడు బలి

ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని ఆత్మహత్య

జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న మృతుడు శివారెడ్డి



శివారెడ్డి (ఫైల్)

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 6 : ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు పడి ఆర్థిక ఇబ్బం దులు తట్టుకోలేక ఓ యువకుడు ఆత్మ హత్య చేసుకున్న ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాయపోల్ గ్రామంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పోలీసులు, గ్రామస్తుల వివరాల ప్రకారం రాయపోల్ గ్రామానికి చెందిన గుండ్లపల్లి శివారెడ్డి(28)యా చారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో నాలుగు సంవత్సరాలుగా జూనియర్ లైన్‌మెన్‌గా పని చేస్తున్నాడు. కొంతకాలంగా అతడు ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి అప్పులుచేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. అందులో భాగంగానే మంగళవారం రాయపోల్ గ్రామంలో తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి తల్లి సావిత్రమ్మ ఇంటికివెళ్లి చూడగా, తలుపు ఎంతకూ తీయకపోవ డంతో చుట్టుపక్కలవారి సాయంలో తలుపులు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా మృతుడు ఉరివేసుకుని చనిపోయినట్లు గుర్తించారు. ఈ మేరకు మృతుడి తండ్రి నర్సింహారెడ్డి ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులే శివారెడ్డి ఆత్మహత్యకు బలమైన కారణంగా పోలీసులు భావిస్తున్నారు.